PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

**విలేకరులు కావలెను.**

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 83 | 08 బుధవారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# కేరళంలో భారీ వర్షాలు



వర్షాలకు వయనాడ్ అతలాకుతలం

కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి

మట్టి దిబ్బల కింద పలువురిని కాపాడిన సిబ్బంది

సహాయక చర్యలకు అడ్డంకిగా మారిన వాతావరణం

వర్షాలపై సిఎం సతీశన్ అత్యవసర భేటీ..వయనాడ్‌కు ఇద్దరు మంత్రులు

**తిరువనంతపురం,జూలై7ప్రజాసీమ :**

కేరళంలో కురుస్తున్న భారీ వర్షాలు మరోసారి వయనాడ్ జిల్లాలో ప్రమా దానికి దారితీశాయి. మంగళవారం మిెప్పాడి సమీపంలోని కల్లాడి ప్రాం తంలో నిర్మాణంలో ఉన్న సొరంగ మార్గం వద్ద భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమా నిస్తున్నారు. భారీ వర్షాలకు వయనాడ్ జిల్లా మెప్పాడి సమీపంలోని కల్లాడి వద్ద కొండచరియలు విరిగిపడ్డాయి. మంగళవారంమధ్యాహ్నం జరిగిన ఈ ఘటనలో ముగ్గురు కార్మికులు మృతిచెందగా, మట్టి కింద కూరుకుపోయిన ఆరుగురిని స్థానికులు రక్షించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన మరికొంతమంది కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మలప్పురం, వయనాడ్ జిల్లాలను కలిపే సొరంగ మార్గం నిర్మాణ పనులు జరుగుతున్న మీనాక్షి వంతెన సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి వయనాడ్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీగా మట్టి, బండరాళ్లు ఒక్కసారిగా కొండపై నుంచి కూలిపడి నిర్మాణ ప్రాంతాన్ని పూర్తిగా కప్పివేశాయి. ప్రమాదం సంభవించగానే అక్కడ ఉన్న కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఘటనలో కనీసం ఐదుగురు గాయపడగా, మరికొందరు మట్టిలో చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక అధికారులు కలిసి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు ఈ ప్రమాదంపై కేరళం ముఖ్యమంత్రి వి.డి.సతీషన్ వెంటనే జిల్లా మంత్రులతో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. సహాయక, పునరావాస చర్యలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ఆదేశించారు.

## ముంబైని ముంచెత్తిన జోరువాన

మహారాష్ట్రలో పలు ప్రాంతాల్లో 600మిమి వర్షపాతం

ముంబై వీధులన్నీ జలమయం..బయటకు రావద్దని హెచ్చరిక

**ముంబై,జూలై7ప్రజాసీమ :**

దేశ ఆర్థిక రాజధాని ముంబైతో పాటు మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో కుండ పోత వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కార ణంగా ముంబైలోని అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహ దారులపై నీరు నిలవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రైలు సేవలు చాలా వరకు నిలిచిపోయాయి. కొన్ని విమాన సర్వీసులు రద్దు కాగా, వందలాది విమానాలు ఆలస్యంగా నడిచాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత 24 గంటల వ్యవధిలో మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో 600 మిలీ మీటర్ల వర్షం కురిసింది. దీంతో ముంబై-పుణె మార్గంలోని కర్జత్-లోనావాలా ఘాట్ రోడ్డులో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఆ రూట్‌లో రెండ్రోజులుగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇక, పుణె జిల్లాలోని ప్రముఖ హిల్ స్టేషన్ అయిన లోనవాలాలో గత 24 గంటల వ్యవధిలో 670 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

## వేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

నిర్ణీత సమయానికి జిఎంఆర్ సంస్థ నిర్మాణాలు

ప్రధాని చేతుల మీదుగా ఎయిర్‌పోర్ట్ ప్రారంభం

పనులపై సమీక్షించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



02

## గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

02

2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి

మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు

ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

## సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రా పుట్టినిల్లు

- హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దాం
- మార్కెట్ సౌకర్యం కల్పిస్తే ఉపాధితో పాటు, కళ సజీవంగా ఉంటుంది
- దేశ సంస్కృతి, సంప్రదాయాల కోసం హస్తకళను కాపాడాలి
- వారసత్వాన్ని సజీవంగా కొనసాగిస్తున్న తీరు అభినందనీయం
- కళాకారుల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవాలి
- హస్తకళా మహోత్సవన్‌ను సందర్శించిన డిప్యూటి సిఎం పవన్

02



## తుంగభద్రకు కొత్త నీరు రాక

ఎగువన వర్ష్యాలతో మొదలైన ప్రవాహం

**కర్నూలు,జూలై7ప్రజాసీమ :**

ఆలస్యమైనా తుంగభద్రకు నీటి రాకడ మొదలైంది. అడుగంటిన తుంగభద్ర జలాశయంలోకి కొత్తనీరు చేరుతోంది. డ్యాం పరీవాహక ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా సోమవారం 1550 క్యూసెక్కుల వరద మొదలై.. సాయంత్రానికి 2,159 క్యూసెక్కులకు పెరిగింది. రెండు రోజుల కిందటివరకూ చుక్కనీరు రాకపోవడంతో డ్యాం వెలవెలబోయింది. రైతాంగం, అధికార యంత్రాంగంలో నిస్తేజం అలుముకుంది. ఈ తరుణంలో నైరుతి రుతుపవనాలు కరుణించాయి. కర్ణాటకలోని మలెనాడు, తుంగభద్ర ఎగువ పరివాహక ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో తుంగ, భద్ర నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. తుంగ జలాశయం నిండటంతో పదిగేట్లను ఎత్తి 18 వేల క్యూసెక్కుల నీటిని సోమవారం దిగువకు విడుదల చేశారు.

## మతాల మధ్య చిచ్చుకు వైసిపి యత్నం

హిందువులపై విషం చిమ్ముతున్న ప్రశ్న రావణ్, ప్రకాశ్ రాజ్,జడ శ్రవణ్

వీరందరికి మద్దతుగా నిలుస్తున్న వైసిపి నేతలు

మబండిపడ్డ ఎపి సాధుపరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద

02

## దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

వివిధ కంపెనీలతో పెట్టుబడులపై విస్తృతంగా చర్చలు

హ్యుందాయ్, మోబిస్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో లోకేశ్ భేటీ

02







02

# సమయం దాటినా రిజిస్ట్రేషన్లు?

సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై ప్రశ్నలు

కార్యాలయ వేళలు ముగిసిన తర్వాత కూడా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు

ప్రత్యేక అనుమతులా..? లేక నిబంధనల ఉల్లంఘనా..?

వేళలు దాటినా సేవలు?

సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏం జరుగుతోంది..?

సమయపాలన పై సందేహాలు - అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాలని ప్రజల డిమాండ్

'డబ్బుంటే టైమ్‌తో పని లేదు' అన్న విమర్శలు..

సూళ్లూరుపేట రిజిస్ట్రేషన్ కార్యాలయంపై ఆరోపణలు

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకతపై ప్రశ్నలు

అధికారుల వివరణ కోరుతున్న స్థానికులు

సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిబంధనలు అమలవుతున్నాయా..?

కార్యాలయ సమయం ముగిసినా కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ల పై ప్రజల్లో అనుమానాలు - విచారణ జరపాలని డిమాండ్

ప్రజాసీమ

# సమయం దాటినా రిజిస్ట్రేషన్లు?

మొదటిపేజీ తరువాయి

**ప్రజాసీమ ప్రతినిధి - సూళ్లూరుపేట**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్ణీత సమయాల అనంతరం కూడా రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సాయంత్రం 4 గంటల తర్వాత కూడా రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు చెబుతున్న నేపథ్యంలో దీనికి ప్రత్యేక అనుమతులు ఉన్నాయా..? ముందుగా టోకెన్లు లేదా స్లాట్లు పొందిన వారి దస్తావేజులనే పూర్తి చేస్తున్నారా..? లేక కొత్తగా ప్రక్రియ చేపడుతున్నారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో 'అమృత్ భాయ్'గా పేర్కొంటున్న వ్యక్తి పాత్ర పై కూడా స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయనకు కార్యాలయ అధికారులతో ఎలాంటి సంబంధాలు ఉన్నాయి..? రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆయన జోక్యం ఉందా..? లేదా ఆయన పై వస్తున్న ఆరోపణలు నిరాధారమా..? అనే అంశాల పై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ వెలువడాల్సి ఉంది. ఈ కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుంచి భూములు, ఇళ్లు, స్థలాలు తదితర ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు వస్తుంటారు. పని వేళలు, స్లాట్ విధానం, టోకెన్ల కేటాయింపు, పత్రాల పరిశీలన, రిజిస్ట్రేషన్ పూర్తి చేసే సమయాల పై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉండాలని పలువురు కోరుతున్నారు.

**ముందుగా స్లాట్ తీసుకున్న వారికేనా..?**

సాయంత్రం 4 గంటలలోపు కార్యాలయానికి చేరుకుని టోకెన్ లేదా స్లాట్ పొందిన వారి రిజిస్ట్రేషన్లను మాత్రమే ఆ తర్వాత పూర్తి చేస్తున్నారా..? లేక సమయం దాటిన తర్వాత కూడా కొత్త దస్తావేజులను స్వీకరిస్తున్నారా..? అనే అంశం పై స్పష్టత అవసరమైంది. ముందుగా నమోదు చేసుకున్న దస్తావేజుల ప్రక్రియ ఆలస్యమై కొనసాగుతుంటే ఆ విషయాన్ని అధికారులు బహిరంగంగా తెలియజేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రత్యేక అనుమతులు ఏమైనా ఉన్నాయా..?**

సాధారణ పని సమయం అనంతరం రిజిస్ట్రేషన్లు నిర్వహించేందుకు ఉన్నతాధికారుల నుంచి ప్రత్యేక అనుమతులు ఉన్నాయా..? అదనపు సమయం వరకు కార్యకలాపాలు కొనసాగించేందుకు శాఖాపరమైన నిబంధనలు ఏమిటి..? ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియ వాటికి అనుగుణంగానే ఉందా..? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.

**అందరికీ ఒకే నిబంధనా..?**

సాధారణ ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు సమయం ముగిసిందని వెనక్కి పంపుతున్నారా..? మరికొందరికి మాత్రం సమయం దాటిన తర్వాత కూడా సేవలు అందుతున్నాయా..? లేక ముందస్తు టోకెన్ పొందిన ప్రతి ఒక్కరికీ సమానంగా అవకాశం కల్పిస్తున్నారా..? అనే అంశం పై కూడా పారదర్శకత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**అమృత్ భాయ్' వ్యవహారం పై నిజానిజాలు తేలాలి**

రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో 'అమృత్ భాయ్'గా పేర్కొంటున్న వ్యక్తి ప్రభావం ఉందంటూ వినిపిస్తున్న ఆరోపణల్లో నిజమెంత..? ఆయనకు అధికారులతో ఏమైనా ప్రత్యేక సంబంధాలున్నాయా..? కార్యాలయ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారా..? లేక ఉద్దేశపూర్వకంగా ఆయన పై ఆరోపణలు చేస్తున్నారా..? అనే విషయాలు నిష్పక్షపాత విచారణలో తేలాల్సి ఉంది. ఆధారాలు ఉంటే చర్యలు తీసుకోవాలని ఆరోపణలు అసత్యమైతే అధికారికంగా ఖండించాలని ప్రజలు కోరుతున్నారు.

**రిజిస్ట్రేషన్ల వివరాలు వెల్లడించాలి**

సాయంత్రం 4 గంటల తర్వాత ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయి..? అవి ముందుగా స్లాట్ పొందినవేనా..? దస్తావేజులు ఏ సమయంలో స్వీకరించారు..? ఆలస్యానికి కారణం ఏమిటి..? అదనపు సమయానికి అనుమతి ఎవరు ఇచ్చారు..? అనే వివరాలను సంబంధిత శాఖ వెల్లడిస్తే అనుమానాలకు తావుండదని పలువురు పేర్కొంటున్నారు.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాలి**

సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని వేళలు, టోకెన్ విధానం, స్లాట్ బుకింగ్, దస్తావేజుల స్వీకరణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు కొనసాగుతున్నట్లయితే అధికారికంగా స్పష్టత ఇవ్వాలని ఏవైనా అక్రమాలు లేదా అనధికార జోక్యం ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సాయంత్రం 4 గంటల తర్వాత కూడా రిజిస్ట్రేషన్లు ఎందుకు కొనసాగుతున్నాయి..? ముందస్తు టోకెన్ల కారణంగానా..? ప్రత్యేక అనుమతులతోనా..? 'అమృత్ భాయ్'గా పేర్కొంటున్న వ్యక్తిపై వస్తున్న ఆరోపణల్లో నిజమెంత..? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది...

# ఏ రాముడు పేరుతో అధికారంలోకి వచ్చారో

**ఆ రాముడే బిజెపికి నూకల చెల్లెలా చేస్తున్నారు**

**గ్లోబల్, లోకల్ గద్దలు భూములను దోచుకుంటున్నాయి**

**అధికారులు ప్రజల పక్షాన ఉంటేనే భవిష్యత్తు**

**తిరుపతి పరిసరాల్లో భూ కబ్జా మాఫియాలు: వి. శ్రీనివాసరావు**

**రాజకీయ నాయకుల చేతిలో అధికారులు బంధీలయ్యారు: కందారపు మురళి**

**చంద్రబాబుకి లాగా పేదవారికి ఓ బస్సు ఇవ్వండి: వందవాసి నాగరాజు**







దేశంలో అధికారం కోసం బిజెపి పార్టీ ఏ రాముడు పేరుతో అయితే అధికారం చేపట్టారు నేడు ఆ రామ మందిరంలో జరిగిన వేలకోట్ల రూపాయల దోపిడీనే వారికి కాలం చెల్లి అధికారం కోల్పోయేలా చేస్తుందని, సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేసుకొని అధికారం చేపట్టిన బిజెపి, అదే సోషల్ మీడియాపై నిషేధాలు విధిస్తూ నేడు పతనావస్థకు చేరుకుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తిరుపతి శ్రీ స్వామి హథీరాంజీ మఠం భూముల అన్యాక్రాంతం, పేదలు కొనుగోలు చేసిన భూముల్లో జరిగిన అన్యాయంపై సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్. జయచంద్ర అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. మన రాష్ట్రంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్లోబల్ గద్దలకు భూములు కేటాయిస్తున్నారని, ఏరా ఎంతమందికి ఉపాధి అవకాశాలు వచ్చాయంటే వారు చెప్పిన దానికంటే చాలా భిన్నంగా కనిపిస్తున్నాయన్నారు. కేజీ బేసిన్ లో లభించే గ్యాస్ కార్పొరేట్ పాలై రాష్ట్రాలు దాటి పోతుంటే, మన రాష్ట్ర ప్రజలు మాత్రం ఇంధన అవసరాలను భరించలేని స్థాయిలో మోయాల్సి వస్తుందన్నారు. తిరుపతి చుట్టుపక్కల ఎన్నడూ లేని విధంగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని, అధికారులను వశపరచుకుని ఇష్టం వచ్చినట్టుగా భూముల దోపిడీ జరుగుతుందన్నారు. శ్రీ స్వామి హథీరాంజీ మఠంకు ఏపీ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర మరికొన్ని రాష్ట్రాలలో దాదాపుగా 2500 ఎకరాలకు పైగా భూములు ఉన్నాయని, వీటిని కాపాడాలని రెండు దశాబ్దాల క్రితమే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ కమిటీ వేసి పరిరక్షించాలని అప్పట్లో చర్యలు తీసుకున్నామన్నారు. అటు తర్వాత మఠం భూములను అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొంచెం కొంచెంగా దోచుకుంటూ నేడు భూములే కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుందన్నారు. 20 ఏళ్ల మునుపు కొనుగోలు చేసిన ఇంటి స్థలాలను రాత్రికి రాత్రి అధికార పార్టీ అండదండలతో రామ సుబ్బారెడ్డి అనే వ్యక్తి గంజాయి బ్యాచ్, రౌడీ మూకలను అడ్డుపెట్టుకొని ఇళ్లను ధ్వంసం చేస్తే ఇప్పటివరకు స్పందించే అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని స్పందించిన దాఖలాలు లేవన్నారు. మరి తిరుపతిలో ప్రభుత్వం పరిపాలిస్తుందా...? లేక భూ మాఫియాలు పరిపాలిస్తున్నాయా...? అని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మఠం భూమిలోని సర్వే నెంబర్ 13 లో సర్వే నిర్వహించి కొచ్చి శేషగిరిరావుకు వచ్చే భూభాగాన్ని సబ్ డివిజన్ చేసి 32 మంది పేద ప్రజలకు న్యాయం జరిగే వరకూ సిపిఎం పార్టీ ఈ పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. అధికారులు ఇప్పటికైనా ఆలోచించి భూమాఫీ ఆవైపు ఉంటారా...? ప్రజల పక్షాన నిలుస్తారా అనేది నిర్ణయించుకోవాలని, లేదంటే ఈ రాజకీయాల కక్షలకు అధికారులు బలికాక తప్పదు అన్నారు. అధికారులు, పోలీసులు ప్రజల పక్షాన ఉంటేనే వారికి భవిష్యత్తు ఉంటుందని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రజలే కాపాడుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని, శ్రీ శక్తి పథకం మహిమ ముఖ్యమంత్రి ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటుకు దారాదత్తం చేస్తున్నారని, శ్రీ శక్తులు ఎప్పుడు వారి మహిమ చూపించాల్సిన అవసరం వచ్చిందన్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు అన్న ముఖ్యమంత్రి ఇలా భూకబ్జాలు తన సొంత జిల్లాలో జరుగుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి వారే మార్కులు వేసుకోవడం కాదని, ప్రజలే వారికి మార్పులు వేసే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు. ఎక్కడైనా సంపన్నులు పేదవారిని ఉద్ధరించిన దాఖలాలు ఉన్నాయా అంటూ పి4 విధానంపై శ్రీనివాసరావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ తిరుపతిని అభివృద్ధి చేయడానికి నిరంతరం ఆలోచిస్తున్నాను అని చెప్పే రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి నగరంలో ఇంత పెద్ద ఎత్తున భూకబ్జాలు జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. తిరుపతిలో రౌడీలు రాజ్యం ఏలుతున్నారని, పోలీస్ స్టేషన్లో సెటిల్మెంటు కేంద్రాలుగా మారిపోయాయని, ఇక రెవిన్యూ ఆఫీసులు రియల్ ఎస్టేట్ ఆఫీసులుగా మారిపోయాయని అన్నారు. తిరుపతి నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో వందల ఎకరాలు ఇలా పగలు రాత్రి అని తేడా లేకుండా ఆక్రమించుకుంటుంటే ఒక జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ప్రతి నెల బోర్డు మీటింగ్ కు హాజరయ్యే దేవాదాయ శాఖ కమిషనర్ మఠం భూములు ఎలా అన్యాక్రాంతమవుతుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇక దేవాదాయ శాఖ మంత్రి కి ఇవన్నీ కనపడటం లేదేమో అని ఎద్దేవా చేశారు. ఈ పరిస్థితులను బట్టి చూస్తుంటే రాజకీయ నాయకుల చేతిలో అధికారులు బందీలుగా మారిపోయారని, ప్రజల ఆస్తులకు, మాన ప్రాణాలకు భద్రత కల్పించాల్సిన విషయం గాలికి వదిలేసినట్లు కనబడుతోందన్నారు. ప్రభుత్వానికి వచ్చే డబ్బులు కోసం శెట్టిపల్లి భూ రిజిస్ట్రేషన్ల విషయంలో రిజిస్ట్రేషన్లు జరిపించుకున్న అధికారులు, తేరా ఆ బాధితులకు న్యాయం చేయడానికి మాత్రం మీ భూమి డబుల్ రిజిస్ట్రేషన్లు జరిగిందని, మీరు అనర్హులని చెప్పడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. శ్రీవారి మెట్టు ప్రాంతంలో అధికార పార్టీ నాయకులు దుకాణాలు కేటాయించాలని ఉద్దేశంతోనే రోజు వ్యాపారం చేసుకుని పొట్ట పోసుకుంటున్న పేదలను అక్కడినుండి ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేసే చర్యలు చేపట్టారన్నారు. ఎన్నికలకు ముందు మాతో కలిసి ధర్నాలకు వచ్చిన వారు నేడు అధికారంలోకి వచ్చాక ఏదైతే నిందలు గత ప్రభుత్వంపై మోపారు అదే తప్పులు వీరు చేస్తున్నారని అన్నారు. తమని తాము కాపలా కుక్కలుగా ప్రకటించుకున్న వారు ఇంత పెద్ద ఎత్తున మఠం భూములు అన్యాక్రాంతం అవుతుంటే నోరు మెదపడం లేదన్నారు. అధికారంలో ఉండే పెద్దలు శ్రీలంక, బెంగాల్, నేపాల్, బాంగ్లాదేశ్ లో జరిగిన ఘటనలు చూసి నేర్చుకోవాలన్నారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ శ్రీ స్వామి హథీరాంజీ మఠంకు సంబంధించిన సర్వేనెంబర్ 13లోని భూమిలో దొంగలు దొంగలు పంచుకున్నట్లుగా ఉందన్నారు. ఈ బహిరంగ సభ పెట్టి ఎక్కడ వాస్తవాలు ప్రజలకు చెబుతామని, యాక్టు 30 అమలులో ఉందని, కేసులు పెడతామని వారించిన, ఎర్రజెండా ఎప్పుడు గానీ బెదిరింపులకు, పోలీసుల కేసులకు భయపడదని స్పష్టం చేశారు. పేదలు ఇల్లు కట్టుకోవాలంటే అనుమతులు కావాలంటారు, మరి అధికార పార్టీ నాయకులకు అటువంటివి అవసరం లేదా అని ప్రశ్నించారు. అధికార పార్టీ దౌర్జన్యాలకు మఠం అధికారులు నిస్సహాయులుగా మిగిలిపోయారని, కొనుగోలు చేసిన స్థలాలను కాపాడుకోవడానికి పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిద్రించడానికి ఉపయోగించే బస్సు లాగా ఈ పేద ప్రజలందరికీ ఒక్కొక్క బస్సు ఇస్తే ఇలాంటి స్థల కేటాయింపులు అవసరమే లేదని అన్నారు. ఒక ప్రజా ప్రతినిధి హోదాలో ఉండి విశ్రాంత న్యాయమూర్తిని నీచమైన పదజాలంతో మాట్లాడటం సభ్య సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే భూ సమస్యల పట్ల ఆయన ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ తిరుపతి పరిసర ప్రాంతాలలో భూకబ్జాలు పెచ్చు మీరిపోయాయని, అడిగిన వారిపై, అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించే పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయన్నారు. నారాయణాద్రి హాస్పిటల్ వెనుక స్థానిక ఎమ్మెల్యే రుద్బలంతో కొంతమంది దాదాపు 600 కోట్ల రూపాయలు విలువైన భూమిని కబ్జా చేయడానికి పూనుకున్నారన్నారు. సిపిఎం పార్టీ చేపట్టిన శ్రీ స్వామి హథీరాంజీ మఠం భూ బాధితులకు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, ఈ భూఆక్రమణలపై సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం శెట్టిపల్లి భూ బాధితులు తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ బహిరంగ సభ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.సుబ్రమణ్యం, రూరల్ కార్యదర్శి సుమన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.జయచంద్ర, సిపిఎం నగర కార్యదర్శి వేణుగోపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, చినబాబు, నగర కమిటీ సభ్యులు నరేంద్ర, సిఐటియు రాష్ట్ర నాయకులు జి.బాలసుబ్రమణ్యం, మహేష్, రమేష్, కుమార్ రెడ్డి, సరిత, శేఖర్, శంకర, నరసింహ, రామ, కొండయ్య, కోటేశ్వరరావు, వరముని, లక్ష్మీనారాయణ, మురళి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మతాల మధ్య చిచ్చుకు వైసిపి యత్నం

మొదటిపేజీ తరువాయి

**విశాఖపట్నం,జూలై7ప్రజాసీమ :**

మతాల మధ్య చిచ్చుపెట్టాలని వైసీపీ చూస్తోందని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆరోపించారు. ప్రశ్న రావణ్, జడ శ్రవణ్ కుమార్, ప్రకాశ్ రాజ్.. ప్రతిరోజూ హిందువులపై విషాన్ని చిమ్ముతున్నారని మండిపడ్డారు. హిందూ వ్యతిరేకంగా ఉన్నవారందరికీ వైసీపీ న్యాయ సహాయం చేస్తోందన్నారు. మంగళవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. హిందువుల పేర్లు పెట్టుకుని సనాతన ధర్మాన్ని కించపరిచేలా నటుడు ప్రకాశ్ రాజ్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల ఆరాధ్య దైవాలను కించపరిచే హక్కు ఎవరిచ్చారని స్వామిజీ ప్రశ్నించారు. ప్రభుత్వం.. తప్పులు చేస్తున్న వారిని చట్టప్రకారం అరెస్టు చేస్తుంటే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో జరిగిన తప్పులను ఎత్తి చూపినందుకే తమను టా÷–గ్గ్÷ట్ చేశారన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీస్తూ చేస్తున్న వ్యాఖ్యల వెనుక వైసీపీ కుట్ర ఉందని స్వామి శ్రీనివాసానంద ఆరోపించారు. తమిళనాడు సీఎం విజయ్‌పై స్వామి శ్రీనివాసానంద సరస్వతి ప్రశంసలు కురిపించారు. హిందూ ఆలయాల నుంచి వచ్చే నిధులను ఆలయాల అభివృద్ధి కోసమే వాడుతామని తమిళనాడు సీఎం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. విజయ్ నిర్ణయాన్ని తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

**అమరావతి,జూలై7ప్రజాసీమ :**

ఏపీకి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దక్షిణ కొరియాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు.హ్యుందాయ్ మోబిస్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో లోకేశ్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈవీ సెమీకండక్టర్స్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో హ్యుందాయ్ మోబిస్ ఆర్ అండ్ డీ/ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. తిరుపతి,అనంతపురం ప్రాంతంలో ఈవీ కాంపోనెంట్స్, బ్యాటరీ సిస్టమ్స్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశారు. ఐఐటీ తిరుపతితో కలిసి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అటానమస్ డ్రైవింగ్, ఆడాస్, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశోధనలకు హ్యుందాయ్ మోబిస్‌తో లోకేశ్ భాగస్వామ్యం కోరారు. అనంతపురాన్ని ఆటోమొబైల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని హ్యుందాయ్ మోబిస్‌కు వినతి చేశారు. టైర్-1 ఆటోమొబైల్ సరఫరాదారుల సమావేశాన్ని ఏపీలో నిర్వహించాలని ప్రతిపాదించారు. హ్యుందాయ్ మోబిస్ విస్తరణకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. అనంతపురం యూనిట్‌లో హ్యుందాయ్, కియా కోసం కీలక మాడ్యూల్స్ తయారు చేయనున్నట్లు హ్యుందాయ్ మోబిస్ తెలిపింది.

మొదటిపేజీ తరువాయి

# సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రా పుట్టినిల్లు

**విజయవాడ,జూలై7(ప్రజాసీమ :**

ఏపీ హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మార్కెటింగ్ ఇంకా పెంచగలిగితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. విజయవాడ అంబేడ్కర్ కళా వేదికలో నిర్వహించిన ఏపీ హస్తకళా మహోత్సవానికి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. హస్తకళాకారులను అనారోగ్య సమస్యల నుంచి కాపాడాలన్నారు. తొలుత అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని, హస్తకళాకారుల పిల్లలు చదువుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. వంశపారం పర్యంగా వచ్చిన కళను ముందుకు తీసుకెళ్లడం కూడా ముఖ్యమే. హస్తకళా రంగాలు భారతదేశ మూలాలు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగాలంటే హస్తకళను, చేనేతను కాపాడుకోవాల్సి ఉందన్నారు. ఒక జాతి గొప్పతనం.. నిర్మించిన భవనాల్లో కాదు.. కళాకారుల్లో కనిపిస్తుంది. కళాకారుల ప్రతిభ.. వారి కష్టాన్ని గుర్తించడానికే ఇక్కడికి వచ్చాను. సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు. అద్భుత కళల వెనుక లక్షల మంది కళాకారుల కృషి ఉంది. వస్తువుల తయారీ మాత్రమే కాదు.. వారసత్వాన్నీ సజీవంగా ఉంచుతున్నారు. తరతరాల సంప్రదాయాన్ని కళాకారులు కాపాడుతున్నారని అభినందించారు.రాష్ట్రంలో 2 లక్షల మందికి పైగా కళాకారులున్నారు. గ్లోబల్ మార్కెట్‌కు అనుసంధానం చేస్తూ హస్తకళా రంగానికి కొత్త దశను తీసుకొస్తాం. వదిలేసిన వస్త్రాలు కూడా వ్యర్థం కాకుండా వస్తువుల తయారీ చూస్తున్నాం. డబ్బు సంపాదనే కాదు.. పర్యావరణ పరిరక్షణ కూడా ప్రాముఖ్యంగా తీసుకుంటున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హస్తకళా రంగం కూడా అభివృద్ధి చెందాలి. మారుమూల గ్రామంలోని కళాకారుడి కృషి.. ప్రపంచానికి చేరాలనేదే ప్రభుత్వ లక్ష్యం. వోకల్ ఫర్ లోకల్ మాత్రమే కాదు.. లోకల్ టు గ్లోబల్ లక్ష్యంగా పని చేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఏపీ పుట్టినిల్లు అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఒక జాతి గొప్పతనం నిర్మించిన భవనాల్లో కాదని, కళాకారుల్లో కనిపిస్తుందని అభివర్ణించారు. కళాకారుల అద్భుత ప్రతిభను, వారి కష్టాన్ని గుర్తించడానికి తాను ఈ కార్యక్రమానికి వచ్చానని తెలిపారు. హస్తకళాకారుల వస్తువుల తయారీ మాత్రమే కాకుండా, వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, రామాయణంలోని రావణ సంహార ఘట్టాన్ని తోలుబొమ్మలాట కళాకారులు ప్రదర్శించిన తీరును పవన్ కల్యాణ్ అభినందించారు. ప్రతి స్టాల్‌ను సందర్శించి, హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా కళాకారులను వ్యక్తిగతంగా పవన్ కల్యాణ్ ప్రోత్సహించారు. కళాకారులతో కలిసిపోయి, వారి నైపుణ్యాలను ప్రశంసించారు. వారి విజయాలు, సవాళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు.

మొదటిపేజీ తరువాయి

# వేగంగా భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు

**విజయనగరం,జూలై7ప్రజాసీమ :**

భోగాపురం ఎయిర్‌పోర్టు పనులను వేగంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మంగళవారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం తుది మెరుగుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీఎంఆర్‌తో కలిసి బ్రహ్మాండమైన ఎయిర్‌పోర్టును నిర్మించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇక్కడికి వచ్చారని.. అనుకున్న సమయానికంటే ముందుగానే నిర్మాణం చేపట్టాలని ఆదేశించారని అన్నారు. ఆ ఆదేశాలు మేరకు అనుకున్న సమయానికే జీఎంఆర్ సంస్థ ఎయిర్‌పోర్టును నిర్మించిందని చెప్పారు. ఎయిరో డ్రో లైసెన్స్ కూడా వచ్చిందని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఎయిర్‌పోర్టు ప్రారంభమైన వారం తర్వాత ఆపరేషన్స్ నిర్వహిస్తామన్నారు. మోదీ షెడ్యూల్ ఖరారైన తర్వాత తేదీ ప్రకటిస్తామని కేంద్ర మంత్రి వెల్లడించారు. విశాఖ ఎయిర్‌పోర్టు కార్యకలాపాలను భోగాపురానికి తరలిస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో 4 కోట్ల మంది ప్రయాణించే విధంగా టెర్మినల్ నిర్మాణం జరుగుతుందన్నారు. 78,000 చదరపు మీటర్ల మేర టెర్మినల్ బిల్డింగ్ నిర్మించామని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్టు.. దేశంలోనే బెస్ట్ ఎయిర్‌పోర్టు డిజైన్‌గా ఉందని కితాబిస్తున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర కళలు, సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా ఇంటీరియర్ డిజైన్ చేపట్టినట్లు చెప్పారు. దేశంలోనే అత్యంత బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా భోగాపురం నిలవనుందని కేంద్ర మంత్రి

ప్రజాసీమ

# కలకడ మండలంలోని ఎస్సీ, ఎస్టీ రైతులకు 7 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు..



**కలకడ ప్రజసీమ :**

కలకడ మండలంలోని ఎస్సీ, ఎస్టీ రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు మొత్తం ఏడు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేసినట్లు కలకడ విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) అరుణ్ కుమార్ తెలిపారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ద్వారా వ్యవసాయ పంపుసెట్లకు తగిన వోల్టేజ్‌తో విద్యుత్ అందడంతో పాటు, ఓవర్ లోడ్ సమస్యలు తగ్గి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్లలో గుడిబండ గ్రామానికి రెండు, రాతికుంటపల్లికి ఒకటి, పాపిరెడ్డి గారి పల్లికి ఒకటి, కదిరిచెరువుకు ఒకటి, ఎనుకొండ పాలెంకు ఒకటి, కలకడ కొత్తపల్లికి ఒకటి చొప్పున కేటాయించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఏఈ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ రైతులు సాగునీటి కోసం విద్యుత్‌పై ఆధారపడుతున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లతో వోల్టేజ్ సమస్యలు తగ్గి, మోటార్లు సక్రమంగా పనిచేయడంతో పంటలకు సకాలంలో నీరు అందే అవకాశం ఉంటుందని చెప్పారు.రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే విద్యుత్ శాఖ ప్రధాన లక్ష్యమని, విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు.

# సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన శ్రీరామ్ చినబాబు

## - మదనపల్లె సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని మనవి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణ సర్వతోముఖాభివృద్ధికి అన్నివిధాలుగా సహకారం అందించాలని ఎపి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మంగళవారం అందజేశారు. మదనపల్లె పట్టణం అన్నమయ్య జిల్లా కేంద్రంగా మారిన తరుణంలో మదనపల్లె పట్టణంలో మౌలిక సదుపాయాల కొరత ఉందని విజ్ఞప్తి చేశారు.విజయవాడ సచివాలయంలో సోమవారం రాత్రి సీఎం శ్రీరామ్ చినబాబు మర్యాద పూర్వ కంగా కలిసి మదనపల్లె అభివృద్ధి అంశాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇందులో ముఖ్యంగా పట్టణ ప్రధాన మార్గాలు బైపాస్,రింగ్ రోడ్డుకు అనుసంధానం చేయడం, పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం చర్యలు,విద్య,వైద్య రంగాలను మరింత అభివృద్ధి చేయడం,ఆసియాలోనే అతి పెద్దదైన టమోటా మార్కెట్ యార్డ్ అభివృద్ధి,రోడ్లు, భవనల శాఖ పరిధిలో రోడ్లు అభివృద్ధి,తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చర్యలు,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని శ్రీరామ్ చినబాబు ముఖ్యమంత్రిని కోరారు.



# బాలయ్య గారి పల్లి పంచాయతీ పోలింగ్ స్టేషన్ 53లో(సర్) డిజిటలైజేషన్‌పై ప్రత్యేక పర్యవేక్షణ చేసిన ఎంపీడీవో భాను ప్రసాద్...

**కలకడ ప్రజసీమ :**

కలకడ మండలంలోని బాలయ్యగారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోలింగ్ స్టేషన్ నంబర్--53లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని కలకడ ఎంపీడీవో భాను ప్రసాద్ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, సర్వే పనులు వేగవంతంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో(సర్)డిజిటలైజేషన్ సమయంలో ఎదురవుతున్న సాంకేతిక (టెక్నికల్) సమస్యలను ఎంపీడీవో స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు.ముఖ్యంగా యాప్ వినియోగం, డేటా నమోదు, నెట్‌వర్క్ సమస్యలు, పత్రాల అప్లోడ్ వంటి అంశాలపై బీఎల్ఓ పుల్లయ్య, అదనపు బీఎల్ఓ దేవేంద్రులతో మాట్లాడి, సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పులేకుండా నమోదు చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో ఆదేశించారు. సర్వేలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించడం అత్యంత ముఖ్యమని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా(సర్)డిజిటలైజేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని, సాంకేతిక సమస్యలు ఎదురైన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు.గ్రామస్థులు కూడా సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించి, అవసరమైన పత్రాలు సమర్పించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ పర్యవేక్షణలో సంబంధిత బీఎల్ఓ పుల్లయ్య, అదనపు బీఎల్ఓ దేవేంద్రులు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# వృద్ధుల సమక్షంలో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

## - హాజరైన జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు మౌలాలి

**మదనపల్లె (ప్రజా సీమ) :**



పట్టణంలో స్థానిక వృద్ధుల అనాధాశ్రమం శాంతి సదన్ నందు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అన్నమయ్య జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు మౌలాలి ఆధ్వర్యంలో అనాధాశ్రమం శాంతి సదన్ లోని వృద్ధులకు బియ్యం బస్తాను అందజేశారు. అదేవిధంగా కేక్ కట్ చేసి తోటి దివ్యాంగులు మరియు వృద్ధులకు పంచి పెట్టారు.ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దివ్యాంగుల తరపున సేవలు అందిస్తున్న మందకృష్ణ మాదిగకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి ఇప్పటికి 32 సంవత్సరాలైన సందర్భంగా అయన చేసిన సేవలు,త్యాగం అమూల్యమైనవని కొనియాడారు. అంతేకాకుండా 2007 సంవత్సరంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్ ను స్థాపించి,వికలాంగుల జీవితాలలో వెలుగును నింపిన మహోన్నత వ్యక్తిగా,దివ్యాంగుల జీవి తాలను,మార్చి వెలుగును నింపిన గొప్ప సంఘసేవకుడిగా అందరి హృదయాల్లో పదిలంగా నిలిచారని పేర్కొన్నారు.అందుకే ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డుతో సత్కరించిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిదంగా వికలాంగుల కోసం ఏపీలో మాత్రమే రూ.6వేలు,10వేలు, 15వేలకు పింఛన్ పెంచిన చరిత్రకు ఆద్యుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు ఈశ్వరి,రెడ్డయ్య శెట్టి,నరసింహులు, సుబ్రహ్మణ్యం, గంగాధర్,యాకూబ్, దొరస్వామి,రెడ్డెప్ప,వెంకటపతి,గార్ల కృష్ణమూర్తి,వృద్ధులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం అవసరం

## - సీఐటీయూ జిల్లా నాయకులు మండెం సుధీర్ కుమార్...

**కలకడ ప్రజాసీమ :**



ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ అన్నమయ్య జిల్లా నాయకులు మండెం సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు.ఆశా డే సందర్భంగా కలకడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన ఆశా కార్యకర్తలను కలిసి సీఐటీయూ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన కరపత్రంలోని డిమాండ్లను వివరించారు.ఆశా కార్యకర్తలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడంలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గర్భిణీల నమోదు, తల్లి–శిశు సంరక్షణ, సురక్షిత ప్రసవాలు, చిన్నారులకు టీకాలు, కుటుంబ నియంత్రణ, అంటువ్యాధుల నివారణ, పోషకాహార కార్యక్రమాల అమలు, ఆరోగ్య అవగాహన కల్పించడం వంటి అనేక బాధ్యతలను వారు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. కరోనా సమయంలోనూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన ఆశా కార్యకర్తల సేవలు మరువలేనివని పేర్కొన్నారు.అయితే ఇంతటి సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు ఇప్పటికీ కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి హక్కులు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఆశా కార్యకర్తలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు నెలకు రూ.26 వేల కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ, ప్రమాద బీమా, ప్రసూతి సెలవులు, ఉద్యోగ భద్రత, పెండింగ్ ప్రోత్సాహకాలు చెల్లించడం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అదనపు ప్రోత్సాహకాలను అమలు చేయడం వంటి అన్ని న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.జూలై 31న అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాలో కలకడ మండలానికి చెందిన ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండెం సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలకడ మండలంలోని ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోమలపై జాగ్రత్త వహించండి

## మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు





**సిద్ధవటం ప్రజా సీమ**

ఆశ డే సందర్భంగా డెంగ్యూ వ్యతిరేక వారోత్సవాలు నిర్వహించి డెంగ్యూ పై అవగాహన కల్పించారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో మంగళవారం ఆశా డే నిర్వహించి డెంగ్యూ వ్యతిరేక వారోత్సవాల నిర్వహించారు ఈ సందర్భంగా మలేరియా సభ్యులు అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని బిసి బాలుర వసతి గృహంలో ఆశా డే సందర్భంగా జులై 1 నుండి 31 వరకు జరిగే డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహించామని విలేజి క్లినిక్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలకు శుభ్రత పరిశుభ్రతపై సిబ్బంది తెలపాలని గృహాల చుట్టూ నీరు నిలవ లేకుండా చూడాలని గృహాల తొట్లలో పాత నీరు తొలగించి కొత్త నీటిని నింపితే లార్వా ఉత్పత్తి కాకుండా ఉంటుందని ప్లాస్టిక్ గ్లాసులు, పూల మొక్కలు, పాత టైర్లు, కొబ్బరి బోండాలలో నీరు నిలవ లేకుండా ఉంచితే దోమలు వ్యాప్తి చెందవని పేర్కొన్నారు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుని సంప్రదించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీమోహన్, సిహెచ్ఓ లక్ష్మీనరసింహ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, సూపర్వైజర్లు శారదా దేవి, మౌలాలి, హెల్త్ అసిస్టెంట్, వెంకటసుబ్బయ్య ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# చేనేతరంగ సమస్యల పరిష్కారానికి వీరభాస్కర్ కృషి అమోఘం

## - ఘనంగా సన్మానించిన చేనేత నాయకులు,కార్మికులు

**మదనపల్లె ప్రజా సీమ :**



ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత,ఓబిసి జాతీయ కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్నారని చేనేత సంఘం నాయకులు కార్మికులు, ప్రశంసించారు. మంగళవారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాదినేని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఓర్సు వీరభాస్కర్ ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మదనపల్లి పట్టణం, సిల్క్ టౌన్ నీరుగట్టువారిపల్లెలోని స్థానిక చేనేత కార్మికులు, నేతన్నల సంక్షేమం కోసం అందరితో కలిసి అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. అనునిత్యం చేనేత కార్మికులు, నేతన్నల కోసం ప్రతి అడుగు ముందుకు వేసి మా చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయించడం, చేనేతరంగ అభివృద్ధికి అనేకసార్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి చేనేత జౌళి శాఖ మంత్రి యస్.సవితమ్మకి వినతిపత్రం సమర్పించారని గుర్తుచేశారు. చేనేత జౌళి శాఖ అధికారులు కమిషనర్ రేఖా రాణి దృష్టికి చేనేత రంగం, నేతన్నల సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రత్యేక కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రంలోని చేనేత జౌళి శాఖ అధికారులు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, న్యాయమైన డిమాండ్ల పరిష్కరించి,కార్మికులకు జీవనోపాధికి భరోసా కల్పించేలా ఆయన అలుపెరగని కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల అమరావతి మంగళగిరి నేతన్న సర్కిల్ వద్ద 48 గంటలు నిరాహార దీక్షలు చేపట్టి చేనేత కార్మికులకు రూ.25 వేలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని,ప్రతి గుంత మగ్గాలకు పని చేస్తున్న వారి చేనేత కార్మికులకు 200 యునిట్లు ఉచితం కరెంట్ అమలు చేయాలని,పవర్ లూమ్స్ మగ్గాలకు 500 యునిట్లు ఉచితం కరెంట్ అమలు చేయాలని తదితర డిమాండ్లపై సోమవారం అమరావతి సచివాలయంలో జరిగిన సమావేశంలో తన గళాన్ని వినిపించారు.దీనిపై బిసి సంక్షేమ శాఖ,చేనేత జౌళి శాఖ మంత్రి యస్.సవితమ్మ చేనేత కార్మికులు సమావేశం ఏర్పాటు నేపథ్యంలో నేతన్నలకు నేతన్న భరోసా రూ.25 వేలు సంక్షేమ పథకాలు నేరుగా మన చేనేత కార్మికులు,నేతన్నలకు ప్రతి సంవత్సరం ఖచ్చితంగా విడుదల చేస్తామని హామీ ఇవ్వడం వెనుక ఆయన కృషి ఎంతో ఉందన్నారు.మున్ముందు ఆయన సారథ్యంలో చేనేతరంగ సమస్యలు పరిష్కారమై చేనేత కార్మికులు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత, కార్మికులు షేక్ బాబ్ జాన్,బి.కొత్తకోట మండలం చేనేత అధ్యక్షులు వై.బయ్యారెడ్డి,రమణ,మహర్షి, శీను,శంకర్,రాఘవ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం స్ఫూర్తిదాయకం

## - ఆయన సేవలను కొనియాడిన ప్రముఖులు- కుమారపురంలో ఘనంగా జన్మదిన వేడుకలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అణగారిని వర్గాల కోసం నాడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి స్ఫూర్తిగా తీసుకొని నేడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బడుగు,బలహీనవర్గాల కృషి చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు,జిల్లా కో-ఇంచార్జి వై.రవీంద్ర మాదిగ ప్రశంసించారు.మంగళవారం పట్టణం లోని కుమారపురం నందు వై.రవీంద్ర మాదిగ, ఎంఎస్పి పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలతోపాటు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనార్టీ నాయకులు ఎస్.ఏ సత్తార్,వినాయక రైస్ మిల్ యజమాని రాయచోటి శశికుమార్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అన్నమయ్య జిల్లా ఇంఛార్జి కోట డేనియల్ మాదిగ,విశిష్ట అతిథిగా ఎంఈఎఫ్ ఓవి రమణ మాదిగ,గంపల శ్రీనివాసులు మాదిగ,మాజీ కౌన్సిలర్ సావిత్రమ్మ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించడం మందకృష్ణ మాదిగ జీవితంలో ఒక మైలురాయిగా నిలిచి పోతుందన్నారు. అదేవిధంగా పేద ప్రజలు తీవ్రమైన జబ్బులు బారిన పడినప్పుడు వారు వైద్యం చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతుండడంతో దీనిపై సుదీర్ఘ పోరాటం చేసి ఆరోగ్యశ్రీ పథకం అమలు కావడానికి క్రియాశీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగని కొనియాడారు. సమాజంలో తారతమ్యాలను రూపుమాపడానికి ఆయన తన వంతు కృషిచేస్తున్నారని కొనియాడారు.ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటిం చడం గర్వకారణం అన్నారు. ఇటీవల చేపట్టిన గోటు విలేజ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించేందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని సూచించారు.అనంతరం వై.రవీంద్ర మాదిగ మాట్లా డుతూ మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని అందులో భాగంగా ఎస్సీ కులానికి చెందిన తేజ్ తను శ్రీ ఇంటర్, వెంకటేష్, జస్మితలు 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించినందుకు వారిని ఘనంగా సన్మానించి, ప్రశంసించడం జరిగిందన్నారు.వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి మాదిగ జాతి,మదనపల్లె కీర్తి ప్రతిష్టలను పెంచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు రాయపేట రమణ, రామకృష్ణ, వెంకటరమణ,రాంబాబు, బాలయ్య, సత్య నారాయణ, శివ,జే.రఘు,మనోజ్ శౌరి,గిరీష్ , విశాల్,రెడ్డి శేఖర్,మణి,అశోక్, దుర్గ,రెడ్డి రాణి,గంగా, లలిత, ఈశ్వరమ్మ, పెద్ద లక్ష్మమ్మ, గంగరాజమ్మ, రెడ్డమ్మ,చిన్ని, కదిరమ్మ,అలివేలమ్మ,మాధవి మరియు కుమారపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య సంస్థలో వేడుకగా వెలుగు సంస్థ వార్షికోత్సవం

## - చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ 30వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో అన్నప్రసాద వితరణ చేశారు.ఇందులో భాగంగా మంగళవారం స్థానిక దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో నిరాధరణకు గురైన పిల్లలకు,బి.కే పల్లిలోని ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పోషక విలువలతో కూడిన అన్నదాన వితరణ చేశారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా దివ్యాంగులు,వృద్ధ మహిళలకు సేవలు అందిస్తున్న వెలుగు స్వచ్ఛంద సంస్థ సేవలు అమూల్యమైనవని కొనియాడారు. దివ్యాంగులైన చిన్నారులు,వృద్ధుల ఆలనా పాలన చూడడమే కాకుండా అవయవాలు లోపం ఉన్నవారికి ఉచితంగా వారికి అవసరమైన పరికరాలను అందజేస్తూ వెలుగు సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు వెలుగు సంస్థ సేవలు అందరికీ ఆదర్శమని,అన్నదాన వితరణ చేసిన వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డికి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,వెలుగు సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# దివ్యాంగులు,వృద్ధుల మమతల కోవెల వెలుగు సంస్థ

## - ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం - అట్టహాసంగా సంస్థ వార్షికోత్సవ వేడుకలు







**మదనపల్లె (ప్రజా సీమ) :**

అమ్మచెరువు మిట్టలోని వెలుగు సంస్థ 30వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న శుభసందర్భంలో మంగళ వారం 30వ వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యం.ఉదయ్ కార్తికేయ రెడ్డి మరియు జి.దేవేంద్ర రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,వెలుగు సంస్థ వ్యవస్థాపకురాలు స్వర్గీయ పద్మజ పాలరాతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వెలుగు సేవాసదన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వెలుగు సంస్థ దివ్యాంగులు మరియు వృద్ధుల కోసం1997 సంవత్సరంలో ప్రారంభించిన వెలుగు సంస్థ నిరంతర సేవలను అందిస్తూ ఎంతో మంది దాతలు,పెద్దల సహాయ,సహాకారంతో నేడు 30వ వసంతంలోకి అడుగు పెట్టిందని,ఇంక ముందు ఎన్నో వసంతాలు జరుపుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో దివ్యాంగ విద్యార్థులు ఆకట్టుకునే నృత్య ప్రదర్శన చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.అంతరం ముఖ్య అతిథులుగా ఎం.ఉదయ్ కార్తికేయ రెడ్డి మరియు జి.దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయగా అందరు వెలుగు సంస్థకు శుభాకాంక్షలు తెలియజేశారు.జి.దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈ వెలుగు సంస్థ ఇంతమంది దివ్యాంగులకు మరియు వృద్దులకు నిరంతర సేవలు అందిస్తున్న వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించారు. రాబోయే రోజుల్లో కూడా వెలుగు సంస్థ మరింత అభివృద్ధి చెంది మరెంతో మందికి సేవలందించాలని ఆకాంక్షిం చారు. ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 1997లో ప్రారంభమైన వెలుగు సంస్థ నేడు 30వ సంవత్సరం లోకి అడుగుపెట్టడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు,ప్రభుత్వ అధికారులు,సేవా సంస్థలు,సిబ్బంది మరియు స్వచ్ఛంద సేవకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జి.దేవేంద్ర రెడ్డిని శాలువాతో సత్కరించి, మొమెంటోను అందజేశారు.చివరిగా అందరికి స్నాక్స్ మరియు కేక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం.ఉదయ్ కార్తికేయ రెడ్డి మరియు జి.దేవేంద్ర రెడ్డి,వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్, కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత,వార్డెన్ స్వీటీ,సిబ్బంది,చిన్నారులు మరియు వృద్దులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 396ని ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలి

## - అర్ధనగ్న ప్రదర్శనతో దస్తావేజు లేఖర్ల నిరసన

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దస్తావేజు లేఖర్లు,వారి సహాయకులు ఆందోళనను ఉధృతం చేశారు.గత ఆరు రోజులుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారు,మంగళవారం కార్యాలయం ముందు బైఠాయించి అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ జీవో అమలుతో రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్ల వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నో సంవత్సరాలుగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నమ్ముకుని జీవనోపాధి పొందుతున్న వేలాది మంది దస్తావేజు లేఖర్లు,వారి సహాయకుల కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదంలో పడతాయన్నారు.ఈ వృత్తిపై ఆధారపడిన కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం జీవో 396ను వెంటనే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంతో పాటు అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని హెచ్చరించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జీవోను రద్దు చేసి దస్తావేజు లేఖర్ల జీవనోపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు.దస్తావేజు లేఖర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రంగు గుణ శేఖర్,జాయింట్ సెక్రటరీ కంగేరి నంద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో మదనపల్లె కమిటీ సభ్యులు మంచినీళ్ల నాగ మునీంద్ర,రంగు రాజేంద్ర,రెడ్డెప్ప యాదవ్,లవాని మహమ్మద్ ఖాన్,కరూర్ వెంకటేష్,రామయ్య గుప్తా,సాయిరాం,మచ్చా నారాయణ,చంద్రశేఖర్,సాయి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య లోపంతో పట్టణ ప్రజలకు తప్పని తిప్పలు

## - ఇళ్ల మధ్యలో చెత్త కుప్పలతో దుర్గంధం

## - వైకాపా సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ ఆగ్రహం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా మదనపల్లె మండలం,కొత్త ఇండ్లు గ్రామపంచాయతీ పరిధిలోని తాళ్ల సుబ్బన్న కాలనీ మూడవ క్రాస్‌ను సందర్శించిన మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్‌కు స్థానిక సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.కాలనీలో ఇళ్ల మధ్యలోనే పెద్దఎత్తున చెత్త కుప్పలు పేరుకుపోయి ఉండటాన్ని ఆయన పరిశీలించారు.చెత్త నుంచి వస్తున్న దుర్వాసనతోపాటు దోమలు,ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక మహిళలు ఆయనకు వివరించారు.చిన్నపిల్లలు,వృద్ధులు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని,పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు.డ్రైనేజీ సమస్య కారణంగా వీధుల్లో మురికి నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.నిసార్ అహమద్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్,స్వచ్ఛ భారత్ పేర్లతో ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు కనీస పారిశుద్ధ్య సౌకర్యాలు కూడా కల్పించలేకపోవడం దురదృష్టకరమన్నారు.ఇళ్ల మధ్యలోనే చెత్త కుప్పలు పేరుకుపోవడం స్థానిక సంస్థల పనితీరుకు అద్దం పడుతోందని విమర్శించారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చెత్తను తొలగించి,కాలనీలో పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని,డ్రైనేజీ మరియు నీటి సమస్యలను సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు,ప్రజారోగ్య శాఖ సిబ్బందిని ఆయన డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా క్రమం తప్పకుండా చెత్త సేకరణ,శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ఇర్ఫాన్,మండల బూత్ కమిటీ అధ్యక్షుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఈశ్వర్ నాయక్,బయ్యా రెడ్డి తదితర పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లా బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా దేవి రెడ్డి ప్రశాంత్ రెడ్డి ఎన్నిక.

**రైల్వే కోడూరు (ప్రజా సీమ )**

భారతీయ జనతా యువ మోర్చా(బీజేవైఎం ) నూతన కమిటీలో తిరుపతి జిల్లా "ఉపాధ్యక్షులు" గా పల్లి మండలం మంగంపేట కాపు పల్లి గ్రామానికి చెందిన దేవిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఈ అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ,బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు హరి ,తిరుపతి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పార్థసారథి, కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ...



# ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పందికాళ్ళ మణి ఎన్నిక ...

రైల్వే కోడూరు (ప్రజా సీమ )

ఏలూరు జిల్లాలో జూలై 3,4,5, తేదీల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు విజయవంతంగా ముగిశాయి ఈ మహాసభల సందర్భంగా తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ ప్రాంతానికి చెందిన పందికాళ్ళ మణి ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పందికాళ్ళ మణి తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం చిట్వేల్ లో మణి మాట్లాడుతూ జిల్లాలో తూర్పు మండలాల్లో వరి, వేరుశనగ తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే హార్టికల్చర్ పండ్ల తోటలకు పేరుగాంచిన రైల్వే కోడూరు ప్రాంతంలో బొప్పాయి, మామిడి, అరటి తదితర పంటలు ఎక్కువగా పండిస్తారని గిట్టుబాటు ధర లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని అన్నారు 5 ఎకరాలు మామిడి తోట సాగు చేయాలంటే ట్రాక్టర్ దుక్కిలు పురుగుమందులు తదితర ఖర్చులు 1.5 వేల నుండి 2 లక్షలు వరకు ఖర్చు అవుతుంది అని అన్నారు ఈ సంవత్సరం ధరలు లేక తోతాపురి (బెంగళూరు) రకం కాయలను తోటలోనే చెట్లకు వదిలేయడం చాలా బాధాకరమని అన్నారు ప్రభుత్వ స్పందించి పండ్ల తోటలకు గిట్టుబాటు ధర హార్టికల్చర్ హబ్ గా మార్చి కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా నన్ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర కమిటీకి మరియు జిల్లా కమిటీకి విప్లవ అభినందనలు తెలియజేశారు



# సిద్ధవటం ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## జిల్లా మధ్య నిషేధిత అధికారి,జె రమేష్

సిద్ధవటం (ప్రజా సీమ)

మండల కేంద్రమైన సిద్ధవటం లోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం కడప జిల్లా మధ్య నిషేధ,అబ్కారీ అధికారి జె రమేష్ తనిఖీలు చేపట్టి పెండింగ్ కేసులు, పలు రికార్డులు పరిశీలించి ఎక్సైజ్ నేరాలు జరగకుండా ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించాలని సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ పరిధిలోని అట్లూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో అక్రమ మద్యం మాదక ద్రవ్యాలు, నాటు సారా, గంజాయి విక్రయాలు జరగకుండా అనుమానిత ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సీఐ రాజశేఖర్ ఎస్సై నారాయణ పాల్గొన్నారు



# సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

## 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం

## సింగరేణికి రూ.75 వేల కోట్ల ఆదాయం

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూలై7ప్రజాసీమ :

తాడిచర్ల-2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చన్నారు. ‘ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30-35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల -2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా‘ అని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమారు 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు.

# గుజరాత్‌లో భారీ వర్షాలు

అహ్మదాబాద్,జూలైప్రజాసీమ :

భారీ వర్షాలకు గుజరాత్‌లోని నీటి పారుదల ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటున్నాయి. జోరువానలు గుజరాత్ అంతటా విస్తారంగా కురుస్తున్నాయి. దీంతె వాగులు వంకలు పొంగుతున్నాయి. భావ్‌నగర్ జిల్లా పాలితానాలోని శెత్రుంజీ డ్యామ్‌కు వరద పోటెత్తింది. ఈ నేపథ్యంలో జలాశయం 59 గేట్లను ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తున్న దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి.

# మిట్స్ వర్సిటీ విద్యార్థులకు జోహో పేరోల్,జోహో బుక్స్ శిక్షణ

## - 45 రోజులపాటు సాగనున్న కార్యక్రమం






మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ లోని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విభాగం వారు మరియు కెరీర్ స్కూల్ హెచ్‌ఆర్ సొల్యూషన్స్,చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థుల కోసం 45 రోజుల జోహో పేరోల్ మరియు జోహో బుక్స్ శిక్షణా కార్య క్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ కార్తీక్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కాత్యాయని, కెరీర్ స్కూల్ హెచ్.ఆర్ సోలుషన్స్,చెన్నై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కాత్యాయని మాట్లాడుతూ నేటి కార్పొరేట్ ప్రపంచంలో డిజిటల్ బిజినెస్ అప్లికేషన్లపై ప్రావీణ్యం అత్యంత అవ సరమని, ముఖ్యంగా హ్యూ మన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, అకౌంటింగ్ ,పేరోల్ అడ్మినిస్ట్రేషన్,స్మాల్ బిజినెస్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో ఉద్యోగాలు సాధించాలంటే ఆధునిక ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన తప్పని సరని తెలిపారు. ఈ 45 రోజుల శిక్షణలో విద్యా ర్థులకు జోహో పేరోల్,జోహో బుక్స్ సాఫ్ట్‌వేర్‌లపై ప్రత్యక్ష (హ్యాండ్స్-ఆన్) శిక్షణ,ఉద్యోగుల డేటాబేస్ నిర్వహణ, పేరోల్ ప్రాసెసింగ్, చట్టబద్ధమైన పేరోల్ అను సరణలు, హాజరు మరియు సెలవుల నిర్వహణ, వేతనాల గణన, బుక్‌కీపింగ్, జీఎస్టీ ఇన్వాయిసింగ్, బ్యాంక్ రీకన్సిలియేషన్, ఆర్థిక నివేదికల తయారీ,క్లౌడ్ ఆధారిత అకౌంటింగ్ విధానాలు వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్-స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు పరిశ్రమకు అవసరమైన డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించుకోవడంతోపాటు ,వాస్తవ వ్యాపార కార్యకలాపాలను నిర్వహించే సామర్థ్యం, విశ్లేష ణాత్మక ఆలోచన,సమస్య పరిష్కార నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని హెచ్‌ఆర్, ఫైనాన్స్, అకౌంటింగ్, బిజినెస్ ఆపరేషన్స్ రంగాల్లో ఇంటర్న్ షిప్‌లు మరియు ఉద్యోగ అవకాశాలను మరింత విస్తరించు కోగలరని తెలిపారు. పరిశ్రమ-విద్యాసంస్థల భాగ స్వామ్యం తో నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణా కార్య క్రమాలు విద్యార్థులను ఆధునిక కార్పొరేట్ రంగ అవస రాలకు అను గుణంగా తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషి స్తాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్-స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి,కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటే శ్వర్లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజమల దేవి విస్తృత పర్యటన

## - అంగన్‌వాడీ కేంద్రాలు,సంక్షేమ హాస్టళ్లు తనిఖీ

## - నాణ్యమైన ఆహారం,మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం







మదనపల్లె (ప్రజా సీమ) :

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజమల దేవి మంగళవారం అన్నమయ్య జిల్లాలో విస్తృతంగా పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలు,గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్లు,ప్రభుత్వ చౌక దుకాణాలు, ఎంఎల్‌ఎస్ పాయింట్‌లను తనిఖీ చేశారు. ఆయా సంస్థల్లో ఆహార నాణ్యత,పరిశుభ్రత, మౌలిక వసతులు,రికార్డుల నిర్వ హణ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీ లించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాల్మీకి పురం మండలంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తొలుత సందర్శించి చిన్నా రులకు అందిస్తున్న కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించారు. గుడ్ల పరిమాణం ప్రమాణాలకు అను గుణంగా లేక పోవడంతో సంబంధిత సిబ్బందిని హెచ్చరించి, నాణ్యమైన, గుర్తింపు ముద్ర (స్టాంప్) కలిగిన కోడిగుడ్లను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. అనంతరం సమీపంలోని పివిసి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, పరిశుభ్రత,ఇతర సౌకర్యాలు సంతృప్తికరంగా ఉన్నా యని అభినందించారు. గుర్రంకొండ రోడ్డులోని అంగన్ వాడీ కేంద్రంతో పాటు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను పరిశీలించారు. గురుకులంలో గడువు ముగిసిన వంటనూనె ప్యాకెట్లను వినియోగిస్తున్నట్లు గుర్తించి వెంటనే నిలిపి వేయాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రెండు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. కలికిరి మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాలను సందర్శించి విద్యా ర్థులతో కలిసి భోజనం చేశారు. అక్కడి సౌకర్యాలు, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ చౌక దుకాణం (ఎఫ్‌పీ షాప్ నెం 1032011)ను తనిఖీ చేసి సరుకుల పంపిణీ,రికార్డులను పరిశీలించారు. పీలేరు మండలంలోని ఎంఎల్‌ఎస్ (ఎంఎల్‌ఎస్) పాయింట్‌తో పాటు ఏపీ బాలికల గురుకుల పాఠశాల,ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం, ఏపీ సోషల్ వెల్ఫేర్ గురుకులం,ఏపీ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లను సందర్శించి విద్యార్థులకు అందుతున్న ఆహారం, వసతులు,పరిశుభ్రత,నిర్వహణను పరిశీలిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజమల దేవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అను గుణంగా అన్నిసంస్థల్లో నాణ్యమైన ఆహారం,మెరుగైన సేవలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు, చిన్నారులకు అందించే ఆహారంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌ఓ రెడ్డి చంద్రిక,లీగల్ మెథరాలజీ, సివిల్ సప్లై,ఫుడ్ సేఫ్టీ,సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారులు,సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

# అవకతవకలపై ప్రశ్నిస్తే తప్పుడు ఆరోపణలా?

## -అన్ని ఆధారాలతో అంగన్వాడీ అవనీతిని నిరూపిస్తాం-పనిచేయకుండా పిల్లల నోరు కొట్టడం భావ్యమా?

## -దేశంలోనే లేనివరికి జీతాలు ఎలా ఇస్తారు- ఇంతకన్నా అవినీతి ఉంటుందా?

వీరబల్లి,(ప్రజా సీమ):

అంగన్వాడీ సెంటర్లలో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తే తమను వేధిస్తున్నారని తప్పుడు ఫిర్యాదులు చేయడం ఏమిటని టిడిపి కార్యకర్త రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప జిల్లా వీరబల్లి మండలం వంగిమల్ల గ్రామం కావలి గడ్డ నందు అంగన్ వాడి సెంటర్ నెంబర్1105148 టీచర్ అంగన్వాడి సెంటర్ కు రాకుండా రాయచోటి నందు బ్యూటీ పార్లర్, బోటిక్ బిజినెస్ పెట్టుకుని అంగన్వాడి సెంటర్ లో ఉన్న పిల్లలకి సరైన పౌష్టిక ఆహారం ఇవ్వకుండా పిల్లలును స్కూల్ కి తీసుకు వెళ్లకుండా ఉండడంతో కలెక్టర్ కి పి జి ఆర్ ఎస్ ద్వారా కంప్లైంట్ చేశామని, అలాగే అంగన్వాడి ఆయా ఆమె సంవత్సరం నుంచి కువైట్ నందు ఉన్నది, కానీ ఆమె పేరుతో గవర్నమెంట్ నుంచి వచ్చే జీతభత్యాలు తీసుకుంటున్నారనీ, అక్కడున్న దళిత కుటుంబాలు పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారనీ, ఇది తెలుసుకొని కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం నేరమా అని ప్రశ్నించారు. దయవుంచి వెంటనే అంగన్వాడి టీచర్ పైన ఆయా పైన చర్యలు తీసుకోవాలని, నిన్నటి దినము ఐ టి డి పి మండల అధ్యక్షుడు రమణాపై ఎస్పీ కి కలెక్టర్ కి అంగన్వాడి టీచర్ ఫిర్యాదు చెయ్యడం ఖండిస్తున్నాము అని బీఎస్పీ నాయకులు తెలియజేశారు. నిజ నిజాలు తెలుసుకొని గ్రామంలో విచారించి కలెక్టర్ ఎవరి ది న్యాయం అన్యాయం విచారణ జరపాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి పార్టీ పెదివిటి నరసింహులు, టిడిపి వీరబల్లి మండల గ్రామ ఉపాధ్యక్షుడు పి రామాంజులు, మండల ఐటీడీపీ అధ్యక్షుడు రమణ ప్రెస్ మీట్ లో పాల్గొనడం జరిగినది.



# చేనేతరంగ సమస్యల పరిష్కారానికి వీరభాస్కర్ అలుపెరుగని పోరాటం

## - ఘనంగా సన్మానించిన చేనేత నాయకులు,కార్మికులు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత,ఓబిసి జాతీయ కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్నారని చేనేత సంఘం నాయకులు కార్మికులు, ప్రశంసించారు. మంగళ వారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాదినేని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఓర్సు వీరభాస్కర్ ని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మదన పల్లి పట్టణం,సిల్క్ టౌన్ నీరుగట్టువారిపల్లెలోని స్థానిక చేనేత కార్మికులు,నేతన్నల సంక్షేమం కోసం అంద రితో కలిసి అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. అను నిత్యం చేనేత కార్మికులు,నేతన్నల కోసం ప్రతి అడుగు ముందుకు వేసి మా చేనేత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయించడం,చేనేతరంగ అభివృద్ధికి అనేకసార్లు బిసి సంక్షేమ శాఖ మంత్రి చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మకి వినతిపత్రం సమర్పించారని గుర్తుచేశారు. చేనేత జౌళి శాఖ అధికారులు కమిషనర్ రేఖా రాణి దృష్టికి చేనేత రంగం,నేతన్నల సమస్యలను తీసుకెళ్లి వాటి పరిష్కా రానికి ప్రత్యేక కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రంలోని చేనేత జౌళి శాఖ అధికారులు సంక్షేమ పథకాలు అమలు చేయాలని,న్యాయమైన డిమాండ్ల పరిష్కరించి,కార్మికులకు జీవనోపాధికి భరోసా కల్పించేలా ఆయన అలుపెరగని కృషి చేస్తున్నారన్నారు.ఇటీవల అమరావతి మంగళగిరి నేతన్న సర్కిల్ వద్ద 48 గంటలు నిరాహార దీక్షలు చేపట్టి చేనేత కార్మికులకు రూ.25 వేలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రతి గుంత మగ్గాలకు పని చేస్తున్న వారి చేనేత కార్మికులకు 200 యునిట్లు ఉచితం కరెంట్ అమలు చేయాలని,పవర్ లూమ్స్ మగ్గాలకు 500 యునిట్లు ఉచితం కరెంట్ అమలు చేయాలని తదితర డిమాండ్లపై సోమవారం అమరావతి సచివాలయంలో జరిగిన సమా వేశంలో తన గళాన్ని వినిపించారు.దీనిపై బిసి సంక్షేమ శాఖ,చేనేత జౌళి శాఖ మంత్రి యస్.సవితమ్మ చేనేత కార్మికులు సమావేశం ఏర్పాటు నేపథ్యంలో నేతన్నలకు నేతన్న భరోసా రూ.25 వేలు సంక్షేమ పథకాలు నేరుగా మన చేనేత కార్మికులు,నేతన్నలకు ప్రతి సంవత్సరం ఖచ్చితంగా విడుదల చేస్తామని హామీ ఇవ్వడం వెనుక ఆయన కృషి ఎంతో ఉందన్నారు.మున్ముందు ఆయన సారథ్యంలో చేనేతరంగ సమస్యలు పరిష్కారమై చేనేత కార్మికులు అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత, కార్మికులు షేక్ బాబ్ జాన్,బి.కొత్తకోట మండలం చేనేత అధ్యక్షులు వై.బయ్యారెడ్డి, రమణ, మహర్షి,శీను, శంకర్,రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షేక్ ముబారక్ జన్మదిన వేడుకలు

## రాజంపేట నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు

**సిద్ధవటం ప్రజాసీమ**

సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుములోపల్లె గ్రామ నివాసి అయిన షేక్ ముబారక్ ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు కాడే చెంచయ్య నాయుడు కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు బాణాసంచాలు పేలుస్తూ పిల్లలు పెద్దలు కేరింతల మధ్య కేక్ కట్ చేయడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ ముబారక్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకోవడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# పీలేరులో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పీలేరు (ప్రజా సీమ) :**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం, ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీలేరు నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పీలేరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గండికోట రెడ్డి కుమార్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఇంగ్లే బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, టీడీపీ బీసీ నాయకుడు, కురబ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వసంతల రాజా హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.చిన్నారుల గుండె జబ్బుల చికిత్సకు ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఆయన పోరాటం కీలకమైందని తెలిపారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం పనిచేస్తోందని అన్నారు.అనంతరం పీలేరు మోడల్ కాలనీ, రేగల్లు, వేపులబైలు, గూడురేవుపల్లి తదితర ప్రాంతాల్లో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, రమణారెడ్డి, యుగంధర్, బాబు, నిరంజన్, వెంకటరామిరెడ్డి, చంద్ర, రెడ్డప్పరెడ్డి, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ యువజన నాయకుడు వంగళ్ల రాజేష్, గండికోట హుస్సేనయ్య, రాచపల్లి వెంకటరమణ, మురళి, రాము, రాజా, పవన్, హరీష్, నరసింహులు, కృష్ణయ్య, గంగాధర్, ఏబీవీపీ నాయకులు మనోజ్, శశి, కిరణ్తో పాటు ఎమ్మార్పీఎస్, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మహిళా డిగ్రీ కళాశాలలో ఉచిత రక్తవర్గీకరణ

## - ప్రతి ఒక్కరు తమ రక్తవర్గాన్ని తెలుసుకోవాలి

## - హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూ బకర్ సిద్ధిక్

**మదనపల్లె :**

జిల్లా కేంద్రం మదనపల్లి మహిళా డిగ్రీ కళాశాల నందు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ ధర్మపత్ని అర్షియ పుట్టినరోజుని పురస్కరించుకొని మహిళా డిగ్రీ కళాశాలలోని రెండు వందల మంది విద్యార్థినిలకు ఉచిత రక్త వర్గీకరణ చేసి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి మాట్లాడుతూ యువత సేవా మార్గం వైపు నడవాలని,విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకొని,రక్తహీనత లేకుండా ఉండాలని,మదనపల్లిలో హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాలు ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్,సంస్థ సభ్యులు అర్షియా,శశి కుమార్,కళాశాల అధ్యాపకులు మోహన్ వలి,స్వప్న,గురుమూర్తి,జ్యోతి,మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# వెలుగు సంస్థ సేవాకార్యక్రమాలు అద్వితీయం

## - ధాత్రి పౌండేషన్ వ్యవస్థాకులు స్వాతి చక్రపాణి ప్రశంసలు

## - వార్షికోత్సవం వేళ ఆనంద నిలయంలో అన్నదానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వెలుగు స్వచ్ఛంద సంస్థ 30వ వసంతంలోకి ప్రవేశిస్తున్న శుభ సందర్భంలో ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆనంద నిలయంలోని వృద్ధులకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి ఆమె కుమారుడు కార్తికేయ రెడ్డి ఆనంద నిలయంలోని వృద్ధులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మహాదానమని, అవసరంలో ఉన్నవారికి ప్రేమతో అందించిన ప్రతి ముద్ద భోజనం ,మానవత్వానికి చిరస్మరణీయమైన సేవ అని మీ సేవాభావం,సమాజం పట్ల మీ అంకితభావం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నట్లు డాక్టర్ స్వాతి చక్రపాణి వెల్లడించారు.సేవా కార్యక్రమాలలో వెలుగు సంస్థ ముందు వరుసలో నిలుస్తోందని,సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.






# ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

## -- డి.ఎస్.పీ.వై. శ్రీనివాసరావు.

**రైల్వే కోడూరు (ప్రజా సీమ )**

ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదాల నివారణలో ఆటో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని రేణిగుంట డి.ఎస్.పీ. వై. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్లు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, నిర్ణీత వేగ పరిమితిలోనే వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. రోడ్డు కూడళ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు మరియు జనసమ్మర్ధం ఉన్న ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని కోరారు. ఈ సూచనలు సాధారణ రోడ్డు భద్రతా మార్గదర్శకాలతో అనుగుణంగా ఉన్నాయి. ప్రతి ఆటోలో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ (పి యు సి ) ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. వాహనం బ్రేకులు, లైట్లు, ఇండికేటర్లు మరియు టైర్లను తరచూ తనిఖీ చేసి రోడ్డు యోగ్యంగా ఉంచాలని సూచించారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని డి.ఎస్.పీ. శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైల్వే కోడూరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ ఎస్సై ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు



# సర్ ప్రక్రియలో నమోదు కాని ఓటర్ల జాబితాలు పరిశీలించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి

**రైల్వే కోడూరు (ప్రజా సీమ ):**

కోడూరు పట్టణం 10వ వార్డు, 18 వార్డు పగడాల పల్లి నందు సర్ ప్రక్రియలో నమోదు కాని ఓటర్ల వివరాలు తెలుసుకొని. వివరాలు స్వీకరించి నమోదును వేగవంతం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తల దిశా నిర్దేశనం చేసిన లి వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజా రెడ్డి.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శివ సాయి, కౌరెడ్డి సిద్దయ్య యాదవ్,ఎంపిటిసి రౌఫ్, ఫరూక్ , కుమార్, నాగేంద్ర, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# ఎస్ఐఆర్‌లో బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలి

ఓటు పదిలానికి ఇదే కీలక సమయం

ఓటు రక్షణకు మరో వారం రోజులు మాత్రమే గడువు

ఎన్యుమరేషన్ ఫారాల పూరణలో ఏమాత్రం అలసత్వం వద్దు

జూలై 15 తర్వాత ఫారాలు పూరించని వారి ఓటు జాబితాలో ఉండదని హెచ్చరిక

తర్వాత ఓటు తిరిగి పొందడం చాలా క్లిష్టమని స్పష్టం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచన





**ప్రజాసీమ : తిరుపతి,రూరల్.**

చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో వైఎస్ఆర్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచించారు. ఓటర్ల హక్కులను పరిరక్షించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావివ్వొద్దని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల పూరణకు మరో వారం రోజులు మాత్రమే గడువు మిగిలి ఉందని, జూలై 15లోపు అర్హులైన ప్రతి ఓటరు ఫారం తప్పనిసరిగా పూర్తి చేసేలా బీఎల్‌ఏలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఫారాల పూరణలో అలసత్వం ప్రదర్శిస్తే అర్హులైన ఓటర్లు కూడా ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. జూలై 15 తర్వాత ఎన్యుమరేషన్ ఫారం సమర్పించని వారి పేర్లు ఓటరు జాబితాలో ఉండే అవకాశాలు తగ్గిపోతాయని, అనంతరం ఓటు తిరిగి నమోదు చేయించుకోవడం కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల ప్రతి బీఎల్‌ఏ బాధ్యతగా వ్యవహరించి ఒక్క అర్హుడి ఓటు కూడా గల్లంతు కాకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవడం కోసం పార్టీ శ్రేణులు, బీఎల్‌ఏలు సమన్వయంతో పని చేయాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచించారు.

# మాదక ద్రవ్యాల పై నాయుడుపేట పోలీసులు ఉక్కు పాదం

**ప్రజాసీమ ప్రతినిధి - నాయుడుపేట**

మాదకద్రవ్యాల నిర్మూలన పై నాయుడుపేట పోలీసులు ఉక్కుపాదం మోపుతూ కఠిన మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీఐ వెంకటేశ్వర్లు సిబ్బందితో కలసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నాయుడుపేట పట్టణంలోని డిగ్రీ కాలేజ్ లోతువాణిగుంట, మురారి, సెంటర్ తదితర పరిసర ప్రాంతాలలో పర్యటించి గంజాయి దొరుకు స్థలాలలో జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా నివాసిత ప్రాంతాలలో ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని హెచ్చరికలు జారీ చేశారు. మత్తు పదార్థలైన గంజాయి, డ్రగ్స్ జోలికి వెళ్లకుండా తమ పిల్లలను జాగ్రత్త చేసుకోవాలని తల్లి తండ్రులు కు హితవు పలికారు. మాదక ద్రవ్యలు సేవించిన విక్రయించిన చట్ట రిత్య నేరమని అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు...





# గరుడ వాహనంపై దివ్య కటాక్షం ప్రసాదించిన శ్రీ సుందరరాజస్వామివారు

వైభవంగా ముగిసిన మూడు రోజుల శ్రీ సుందరరాజస్వామివారి అవతార మహోత్సవాలు







**ప్రజాసీమ : తిరుచానూరు.**

తిరుచానూరులోని శ్రీ సుందరరాజస్వామివారు మంగళవారం రాత్రి గరుడ వాహనంపై దివ్యంగా విహరిస్తూ భక్తులకు అభయానుగ్రహాలు ప్రసాదించారు. మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ సుందరరాజస్వామివారి అవతార మహోత్సవాలు మంగళవారంతో శాస్త్రోక్తంగా ముగిశాయి. మహోత్సవాల చివరి రోజున మధ్యాహ్నం 3 గంటలకు శ్రీకృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజస్వామివారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంతో మహా అభిషేకం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ అభిషేక సేవ భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తింది. అనంతరం సాయంత్రం 5.45 గంటలకు శ్రీకృష్ణస్వామివారి ముఖ మండపంలో ఊంజల్ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనంపై శ్రీ సుందరరాజస్వామివారు ఆలయ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్య దర్శనం కల్పించారు. "గోవింద... గోవింద..." నామస్మరణల మధ్య జరిగిన గరుడ వాహన సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి, ఆలయ అర్చకులు బాబుస్వామి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# చెస్ క్రీడాకారుడు వియాన్ కృష్ణ అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించాలి

## నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల.ప్రవీణ్

**ప్రజాసీమ ప్రతినిధి - నాయుడుపేట**

39వ నేషనల్ అండర్ 7 ఓపెన్ సచెస్ ఛాంపియన్షిప్ - 2026 పోటీల్లో 7.5/9 పాయింట్లతో జాతీయ స్థాయిలో 4వ స్థానం సాధించిన సరస్వతి మహా విద్యాలయ విద్యార్థి కాటూరు వియాన్ కృష్ణ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జి ఉయ్యాల.ప్రవీణ్ అన్నారు. నాయుడుపేట సరస్వతి మహా విద్యాలయలో మంగళవారం సమస్త్ర స్పోర్ట్స్, ఆర్ఓఐసెస్ అకాడమీల ఆధ్వర్యంలో జాతీయ సేస్ క్రీడాకారుడు కాటూరు వియాన్ కృష్ణకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల.ప్రవీణ్ సెస్ క్రీడాకారుడు వియాన్ కృష్ణకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..చిన్న వయసులో జాతీయస్థాయి సెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి నాలుగో స్థానం సాధించిన వియాన్ కృష్ణ భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు, చెస్ క్రీడాకారుడు వియాన్ కృష్ణ ను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యంతో పాటు కోచ్ తదితరులను అభినందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమస్త్ర స్పోర్ట్స్, ఆర్ఓఐ చెస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్, హెడ్ కోచ్ కామిరెడ్డి మహేంద్ర, సరస్వతి మహా విద్యాలయ పాఠశాల ప్రిన్సిపాల్ తోట.విజయ ప్రియ, ఏఎంసీ డైరెక్టర్ కామిరెడ్డి.కేశవరెడ్డి, సెస్ క్రీడాకారుడు వియాన్ కృష్ణ తల్లిదండ్రులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు...





# దామినేడులో ఎస్ఐఆర్‌ను పరిశీలించిన భూమన







చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో కలిసి క్షేత్రస్థాయి తనిఖీ

అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో వుండాలి

బీఎల్‌ఏలు, బీఎల్‌ఓల పనితీరుపై ప్రత్యక్షంగా ఆరా

**ప్రజాసీమ : తిరుపతి,రూరల్.**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకత్వం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితో కలిసి సోమవారం తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీ దామినేడు గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న పనితీరును స్వయంగా పరిశీలించిన భూమన అర్హులైన ప్రతి ఓటరికి ఓటరు జాబితాలో స్థానం కల్పించడం ఎన్నికల వ్యవస్థ బాధ్యత అని స్పష్టం చేశారు. అర్హుల పేర్లు తొలగిపోకుండా, అనర్హుల పేర్లు చేరకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగాలని అక్కడి బీఎల్‌ఓకు సూచించారు. చంద్రగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ఒక్క అర్హుడి ఓటు కూడా కోల్పోకుండా బీఎల్‌ఏలు నిరంతరం అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించడం, అవసరమైన ఎన్యుమరేషన్ ఫారాలు సక్రమంగా నింపించడం, ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడం వంటి అంశాల్లో ఎలాంటి అలసత్వానికి తావివ్వొద్దన్నారు. అనంతరం భూమన, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గ్రామంలో పలు ప్రాంతాలను సందర్శించి ఓటరు జాబితా సవరణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్‌సీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు. భూమన రాకతో అప్రమత్తం..వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిల రాకతో దామినేడు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే బీఎల్‌ఓలు అప్రమత్తమయ్యారు. తమ వద్దనున్న ఎన్యుమరేషన్ ఫారాలను తప్పులు లేకుండా పూరించి, ఓటర్లకు అవగాహన కల్పించే పనులను చకచకా పూర్తి చేశారు.

# ఉపాధిహామీ సిబ్బంది పై విచారణకు ఎపిడి

**ప్రజాసీమ ప్రతినిధి - వాకాడు**

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో విబి.జి.రామ్.జి పథకం నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఏపీడి వరప్రసాద్ వాకాడు మండలానికి విచ్చేశారు. అలాగే గత సోషల్ ఆడిట్ లో ముట్టింబాక పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పనులలో పిట్ పాండ్స్ లలో కొలతలలో వ్యత్యాసాలు చూపించి రికార్డు నమోదు చేసినందున సిబ్బంది, అధికారుల పని తీరు పర్యవేక్షణ, విచారణకు జిల్లా ఎపిడి వరప్రసాద్ మండలానికి విచ్చేసి రిపోర్టులను తయారు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి ప్రసాద్, ఏవో శ్రీనివాసులు, ఏపీఓ విజయ పాల్గొన్నారు..



ప్రజాసీమ

# ప్రశ్న రావణ్ కు 14 రోజుల రిమాండ్ - నెల్లూరు జైలుకు తరలింపు

- బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్‌కు రిమాండ్
- ప్రశ్న రావణ్‌కు రిమాండ్ విధించిన గన్నవరం కోర్టు
- ఈ నెల 18 వరకు రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి
- రావణ్‌ను నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలింపు
- మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసేలా, సాయుధ తిరుగుబాటును ప్రోత్సహించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదు

పిర్యాదు పై బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్ పై కృష్ణా జిల్లా గన్నవరం పోలీసులు కేసు నమోదు

**ప్రజాసీమ ప్రతినిధి - నెల్లూరు టౌన్**

ఉపా చట్టం కింద అరెస్టైన యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్‌కు గన్నవరం కోర్టు రిమాండ్ విధించింది. ఈ నెల 18 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అనంతరం రావణ్‌ను నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. అటు కృష్ణా జిల్లా కృత్తివెన్నులో అతని పై మరో కేసు నమోదైంది. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసేలా, సాయుధ తిరుగుబాటును ప్రోత్సహించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదు పై బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్ పై కృష్ణా జిల్లా గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. దేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతకు భంగం కలిగిస్తూ దేశద్రోహానికి పాల్పడ్డారంటూ బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్లు, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం – ఉపా సెక్షన్ల కింద ఆయన పై అభియోగాలు మోపారు. శనివారం అర్ధరాత్రి రావణ్‌ను అరెస్ట్ చేసి గన్నవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆదివారం సాయంత్రం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు. బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్ పై గన్నవరానికి చెందిన జనసేన నాయకుడు, రహదారుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గరికపాటి శివశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రావణ్ తాను నిర్వహిస్తున్న ప్రశ్న అనే యూట్యూబ్ ఛానెల్‌లో నిషేధిత తీవ్రవాద సంస్థ సీపీఐ – మావోయిస్టును కీర్తిస్తూ ప్రజల్లోకి మావోయిస్టు భావజాలాన్ని తీసుకెళ్లేలా సాయుధ తిరుగుబాటును ప్రోత్సహిస్తూ ఓ వీడియో అప్‌లోడ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. రావణ్ చర్యలు దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రత, భద్రతకు హానికరమని ఆందోళన వ్యక్తం చేశారు. అతని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ఎలక్ట్రానిక్ సాక్ష్యాలను భద్రపరచాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీని ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు, రావణ్‌ను అరెస్ట్ చేసి ఉపా కేసు నమోదు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి యూట్యూబర్ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్ పై మరో కేసు నమోదైంది. కృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం కృత్తివెన్ను జనసైనికులు, పార్టీ మండల అధ్యక్షుడు ఒదుగు ప్రభాస్ రాజు ఫిర్యాదు మేరకు కృత్తివెన్ను పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు...



# జనసేనలో ఇతర సామాజిక వర్గాల నాయకులకు ఆ.. అర్హత లేదా..? ఆ అవకాశం లేదా..?

**ప్రజాసీమ : శ్రీకాళహస్తి.**

నియోజకవర్గం జనసేన ఇంచార్జి పదవి కోసం దరఖాస్తు చేసినోళ్లు అంతా కాపులే ఇతర సామాజిక వర్గాల నాయకులకు ఆ.. అర్హత లేదా..? ఆ అవకాశం లేదా..? ఇతర సామాజిక వర్గాల నాయకులకు ఆ.. అర్హత లేదా..? ఆ అవకాశం లేదా..? శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన మాజీ ఇంచార్జి వినుత కోటాని జనసేన అధిష్టానం తొలగించడంతో తిరిగి ఆ పదవిని భర్తీ చేసి పార్టీని అభివృద్ధి పథంలో నడిపేందుకు జనసేన నాయకులు నుంచి ఇటీవల తిరుపతిలో దరఖాస్తులు స్వీకరించారు. అయితే నియోజకవర్గం జనసేన ఇంచార్జి పదవి కోసం దరఖాస్తు చేసిన నాయకులు అంతా కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలే కావడం విశేషం.నియోజకవర్గం జనసేన ఇంచార్జి పదవి కోసం దరఖాస్తు చేసిన వారిలో నగరం జయలలిత కుటుంబ సభ్యులు, దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, నరేంద్ర దండి, అంజూరు చక్రధర్, గరికపాటి చంద్ర శేఖర్ లు వున్నారు. వారంతా జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సామాజికవర్గానికి చెందిన వారే కావడం తెలిసిందే. అయితే ఈ పదవిని ఇతర సామాజిక వర్గాల నాయకులకు ఆ.. అర్హత లేదా..? ఆ అవకాశం వున్నా దరఖాస్తు చేయలేదా..? అనే అనుమానం వస్తోంది. ఇప్పటికే పవన్ కళ్యాణ్ కుల ప్రస్తావన వద్దని జనసేన పార్టీ నేతలకు సూచిస్తూ వున్న విషయం తెలిసిందే. మరి నియోజకవర్గం జనసేన ఇంచార్జి పదవి కోసం ఎందుకో ఇతర సామాజిక వర్గాలకు చెందిన జనసేన నాయకులు దరఖాస్తు చేయలేదో అర్థం కావడం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తూ వున్నారు. మరి జనసేన అధినాయకులు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో..? ఏ నేతను జనసేన నియోజకవర్గం ఇంచార్జి పదవి వరిస్తుందో..? వేచి చూడాలి.

# 'తల్లికి వందనం' లబ్ధిదారులకు ఐపిపిబి ఖాతాలు తప్పనిసరి

- పాన్ కార్డు లేకుండానే పోస్టల్
- బ్యాంకులో ఖాతా ప్రారంభించే అవకాశం

**ప్రజాసీమ : తిరుపతి కలెక్టరేట్.**

'తల్లికి వందనం' పథకం కింద ఆర్థిక ప్రయోజనం పొందనున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులు, విద్యార్థినులు తప్పనిసరిగా బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారిత అధికారి వి.వి. హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. పాన్ కార్డు అవసరం లేకుండానే ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి)లో విద్యార్థుల పేరుపై ఖాతా ప్రారంభించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. జనన ధృవీకరణ పత్రం లేదా పదో తరగతి ఉత్తీర్ణత ధృవీకరణ పత్రం, ఆధార్ జిరాక్స్‌తో సమీప పోస్టాఫీసులో ఖాతా తెరవవచ్చన్నారు. 18 ఏళ్లలోపు విద్యార్థుల విషయంలో తల్లి లేదా తండ్రి బయోమెట్రిక్ ధృవీకరణతో పాటు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ ఫోన్ తీసుకురావాలని సూచించారు. ఖాతా ప్రారంభించే సమయంలో కనీసంగా రూ.200 జమ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం త్వరలోనే పథకం నిధులను విడుదల చేయనున్నందున అర్హులైన విద్యార్థులు వెంటనే ఎన్పీసీఐ మ్యాపింగ్, సీడింగ్ పూర్తిచేసుకోవాలని కోరారు. ఖాతా ప్రారంభంలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత అధికారి ఎస్. శైలేష్‌ను 6301163432లో సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్

**ప్రజాసీమ : తిరుపతి కలెక్టరేట్.**

రైల్వే ప్రాజెక్ట్,భూసేకరణ, జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజ పట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి, రాయల్ ఎంఫిల్డ్ కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పి డి లు, రవీంద్ర రావు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి వామన మూర్తి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి వెల్ఫేర్ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి ఎస్ఈ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్ ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, పాకాల - తిరుపతి, తిరుపతి - కాట్పడి అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.వడమాలపేట, ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, సంబంధిత తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, చైతన్య, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన

- మహిళలు, చిన్నారుల భద్రతకు బలమైన పునాది.
- ఎస్‌వీఐఎంఎస్ నర్సింగ్ కళాశాలలో మహిళా పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం.
- పోక్సో చట్టం, మహిళల హక్కులు, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నివారణపై సమగ్ర అవగాహన.
- మాదకద్రవ్యాల వ్యసనం, మహిళలు-చిన్నారులపై నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచన.
- ప్రభుత్వ ఉద్యోగాల అవకాశాలు, లక్ష్యసాధనతో కూడిన విద్యపై ప్రేరణాత్మక సందేశం.

**ప్రజాసీమ : తిరుపతి.**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ అదనపు ఎస్పీ శ్రీమతి శ్రీలత ఆధ్వర్యంలో, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ తమిమ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈరోజు తిరుపతిలోని ఎస్‌వీఐఎంఎస్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు పోక్సో చట్టం, మహిళల హక్కులు, న్యాయ అవగాహన, మహిళలపై జరిగే నేరాలు, చిన్నారులపై లైంగిక సంబంధించిన నేరాలు, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై సమగ్రంగా వివరించారు. అదేవిధంగా విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో విద్యను అభ్యసించాలని, ప్రభుత్వ ఉద్యోగాల ప్రాముఖ్యత, భవిష్యత్తులో అందుబాటులో ఉండే ఉపాధి అవకాశాల గురించి అవగాహన కల్పించి, మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన 250 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొని అవగాహన పొందారు.తిరుపతి జిల్లా పోలీస్ శాఖ మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విద్యాసంస్థలు మరియు సమాజంలో నిరంతరం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ సురక్షిత సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తోంది.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల అత్యవసర సేవల నంబర్ 112కు, మహిళల సహాయానికి 181కు, సైబర్ మోసాలకు 1930కు లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తిరుపతి జిల్లా పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు దీపిక, కుళ్లాయప్ప, నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, తిరుపతి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుజాత, శక్తి బృందం మరియు ఈగల్ బృందం సభ్యులు పాల్గొన్నారు.






# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాసీమ : రేణిగుంట.**



రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ పరిధిలోని కట్టపుట్టాలమ్మ గుడి సమీపంలో మంగళవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు రేణిగుంట పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం మేరకు మృతుడు 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు ఉండచ్చు అని అంచనా వేశారు. సంఘటన స్థలంలో మద్యం సీసాలు లభ్యమవడంతో మద్యం సేవించి డిహైడ్రేషన్ లేదా ఇతర కారణాల వల్ల మృతి చెందాడ అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహం పై ఎటువంటి గాయాలు లేవని తెలిపారు.ఈ సంఘటనపై రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడి వివరాలు తెలిసినవారు రేణిగుంట పోలీస్ స్టేషన్ ను సంప్రదించవలసిందిగా పోలీసులు తెలిపారు.

# అమ్మవారి దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**ప్రజాదమీక్ష : తిరుచానూరు**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మంగళవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బి .వి .ఎల్. ఎన్. చక్రవర్తి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయం వద్ద వీరికి ఆలయ అధికారులు మరియు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు గావించారు దర్శనానంతరం అమ్మవారి ఆశీర్వాద మండపంలో వేద పండితులతో ఆశీర్వాదం నిర్వహించి ఆలయ అధికారులు మరియు అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో. దేవరాజులు సూపర్డెంట్ రమేష్ . ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma